ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

గురువారం, జూన్ 25, 2026

# ఉద్యోగులకు సర్కారు బంపర్ ఆఫర్..

## అడగకున్నా ఫ్రీగా 'కోటి' రూపాయల బీమా!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 25:** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు రేవంత్ రెడ్డి సర్కారు గట్టి గుడ్ న్యూస్ చెప్పింది. సాధారణ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, ఇతర తాత్కాలిక సిబ్బంది, పెన్షనర్లకు కూడా పైసా ఖర్చు లేకుండా ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించబోతున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో రవీంద్రభారతిలో రాష్ట్ర ప్రభుత్వం 14 ప్రముఖ బ్యాంకులతో చారిత్రాత్మక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఆయా పత్రాలపై సీఎం సంతకాలు చేసి ఈ సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "సంస్థ లేదా ప్రభుత్వం కోసం రాత్రింబవళ్లు కష్టపడేటోళ్లకు అండగా ఉండాల్సిన పూర్తి బాధ్యత యజమానిదే.



ఉద్యోగులు అడగకపోయినా.. వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించిన ప్రభుత్వమే ఒకడుగు ముందుకు వేసింది" అని సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్‌గా నిలిపేందుకు శ్రమిస్తున్న ఉద్యోగు లందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ పాలసీ కోసం ఉద్యోగులు ఎలాంటి ప్రీమియం (పైసలు) కట్టాల్సిన అవసరం లేదు. జీతాల ఖాతాలున్న బ్యాంకుల ద్వారానే ఇది వర్తిస్తుంది. డ్యూటీలో ఉండి ప్రమాదవశాత్తు ఏమైనా జరిగితే ఒక్కో ఉద్యోగికి రూ. కోటి నుంచి రూ. 1.5 కోట్ల వరకు బీమా కవరేజీ అందుతుంది. ఒకవేళ విమాన ప్రమాదంలో మరణిస్తే బ్యాంకులు రూ. 2 కోట్ల నుంచి రూ. 3 కోట్ల వరకు భారీ బీమాను అందజేస్తాయి. ఉద్యోగులు రిటైర్ అయి పెన్షన్ తీసుకుంటున్న కాలంలో కూడా ఈ ఇన్సూరెన్స్ ప్రయోజనాలు అందేలా పక్కా ఏర్పాట్లు చేశారు.



ఈనెల 28న నల్లగొండకు సీఎం రేవంత్ రెడ్డి.. భారీ బహిరంగ సభ 2



అన్నా బాగున్నావా.. అప్యాయంగా పలకరించుకున్న కేటీఆర్, ఈటల 2



ప్రధాని మోదీతో అమెజాన్ సీఈఓ భేటీ.. భారత్‌లో రూ.లక్షల కోట్ల పెట్టుబడి ప్రకటన 2



ఇరాన్ అధ్యక్షుడి టూర్‌లో పాక్ ప్రధాని వింత ప్రవర్తన.. నెట్టింట తీవ్ర దుమారం 3

- 'ఫ్రెండ్లీ పోలీసింగ్' అంటే గిదేనా సార్లు..?
- కంప్లైంట్ ఇయ్యనికి పోతే.. ఎదురు కౌన్సిలింగ్ ఇస్తున్నరట!
- కుర్చీ ఇయ్యకపాయె, కూసుంటే ఒప్పుకోకపాయె..!
- బాధితులకు భరోసా దేవుడెరుగు.. బాబుల దబాయింపులకే సరిపోతందట!
- సాదా సీదాగా పోతే సదురుకుంటలేరని.. కొత్వాల్ వేసిన 'డెకాయ్' స్కెచ్!
- ఠాణాలల్ల రిసెప్షన్ కానిస్టేబుల్ల లీలలపై సజ్జనార్ సారు నజర్.
- నకరాలు చేసినోళ్లకు సస్పెన్షన్లు, ఛార్జ్ మెమోలు..!
- ఇక..స్టేషన్ల తోక ఊపితే.. ఏఐ బావ పట్టుకుంటడు కేర్ ఫుల్ !
- పోలీసోళ్లు ఇజ్జత్ ఇయ్యక పోతే... వెబ్‌సైట్ల ఇచ్చిపడేయ్యుండ్రి మరి..!




# న్యాయం కోసం పోతే....నకరాలా..?

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 25:** పెద్దమనుషులు సెప్పిన్రు.. "పోలీసోళ్లతోని దోస్తీ వద్దు.. దుష్మనీ వద్దు" అని. కానీ, ఏదైనా ఆపదొచ్చి పోలీస్ స్టేషన్ మెట్లెక్కితే.. అక్కడ దోస్తీ దేవుడెరుగు, కనీసం మనుషుల లెక్క కూడా చూస్తలేరంట మన ఖాకీలు.. "బాధితులకు భరోసా ఇస్తాం.. ఫ్రెండ్లీ పోలీసింగ్ చేస్తాం" అని గోడల మీద పెద్ద పెద్ద అక్షరాలతోటి బొమ్మలు గీసుకునుడు కాదు సార్.. లోపల జరిగే ముచ్చట వేరే ఉంది.

న్యాయం కావాలనిపీఎస్‌కు పోతే.. లొల్లి గిట్లనే ఉంటదా? కాంప్లైంట్ ఇయ్యడానికి వస్తే కుర్చీ ఇచ్చి కూర్చోబెట్టాల్సింది పోయి.. ఎదురు తిరిగి దబాయిస్తారా? ఇదేంది సార్ అనడిగితే.. కానిస్టేబుల్ సార్లు అమర్యాదగా, నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారట. గీ పాడు పద్ధతిని పట్టుకోవడానికే మన హైదరాబాద్ సీపీ సజ్జనార్ సార్ రంగంలోకి దిగిండు. సివిల్ డ్రెస్సులేసి 'డెకాయ్ ఆపరేషన్' పేరుతో కొందరిని పంపితే.. మన రిసెప్షన్ సార్ల అసలు రంగు బయట పడ్డది!

### సాదా సీదాగా పోతే సదురుకుంటలేరు..

సీపీ సార్ పక్కా ప్లాన్ తోటి.. ఖాకీ బట్టలు తీసేసి, సాదా సీదా జనాల లెక్క కొంతమంది పోలీసులనే పీఎస్‌లకు పంపిండు. "సార్.. గిట్ల పైసలు పోయినయ్, గిట్ల మొబైల్ కొట్టేసిన్రు" అని లబోదిబోమంటూ పోతే.. మన ఠాణాల్ల ఉన్న రిసెప్షనిస్టులు, అడ్మిన్ ఎస్సైలు, ఎస్సైల ముఖాలు మాడిపోయినయ్. "పో.. పో.. రేపు రా, మాపు రా.. ఇప్పుడేం తీసుకోం" అంటూ గద్దించిన్రు. ఒక్కటి కాదు, రెండు కాదు.. దాదాపు 12 పోలీస్ స్టేషన్లలో గిదే తంతు మరి.. బాధితులను సతాయించడంలో మనోళ్లు పీహెచ్‌డీ చేసినట్టు తేలింది. ఇదేనా మీ పనితీరు? జనాలతోటి మాట్లాడే పద్ధతి గిదేనా అంటూ కొత్వాల్ సజ్జనార్ సార్ సదరు సిబ్బందికి గట్టిగనే క్లాస్ పీకిండు. నిర్లక్ష్యం చూపినోళ్లకు ఛార్జ్ మెమోలు, సస్పెన్షన్ల తో దిమ్మతిరిగే షాక్ ఇచ్చిండు.

**సార్లు.. ఇకనైనా భాష.. తీరు మార్చుకోకుంటే అంతే సంగతులు!**

ఇప్పటికైనా మారండి సార్లు! జనాలు మీ దగ్గరికి వచ్చేది సంతోషంతో కాదు, ఏదో ఆపదొచ్చి ఆసరా కోసం వస్తారు. వాళ్లను గిట్ల తిప్పుకుంటే పాపం తగులుతుంది. సీపీ సార్ ఆల్రెడీ వార్నింగ్ ఇచ్చిండు.. ఇకనైనా మీ నకరాలు బంద్ చేయకుంటే ఉద్యోగాలకే ఎసరు వస్తది జాగ్రత్త.

### ఠాణాలో తోక ఊపితే.. 'ఏఐ' పట్టుకుంటుంది.!

ఇక నుంచి పీఎస్‌లలో బాధితులను తిప్పుకునే ఆటలు సాగవు. దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత కంప్లైంట్ రికార్డర్‌ను తీసుకొచ్చారు. అంటే.. మీరు కంప్లైంట్ ఇవ్వడానికి పోయినప్పుడు అక్కడ పారదర్శకత ఉంటుంది. ఒకవేళ ఏదైనా పోలీస్ స్టేషన్‌లోనైనా మీకు అనుచిత అనుభవం ఎదురైతే.. భయపడకుండా పూర్తి వివరాలతో హైదరాబాద్ సిటీ పోలీస్ వెబ్‌సైట్ ద్వారా నేరుగా పెద్ద సార్లకే ఫిర్యాదు చేయవచ్చు. కాబట్టి.. పబ్లిక్ తోటి పద్ధతిగా ఉండండి.. లేదంటే లీగల్ గా బుక్కయిపోతారు సార్లు..!



బాగ్ అంబర్‌పేట్‌లో ఓటర్ల ఫామ్స్ పంపిణీ చేస్తోన్న డీఎంసీ మారుతీ దివాకర్

# ఇంటింటికి తిరుగుతూ ఓటర్ల ఫామ్స్ పంపిణీ..

- అపోహలు నమ్మొద్దన్న డీఎంసీ మారుతీ దివాకర్..


**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 25:** బాగ్ అంబర్‌పేట్ డివిజన్‌లోని భరత్ నగర్ (పోలింగ్ బూత్ నంబర్ 41) పరిధిలో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ జోరుగా ప్రారంభమైంది. సర్కిల్ డీఎంసీ మారుతీ దివాకర్, బిఎల్వో ముక్తేశ్వర్‌తో స్వయంగా కలిసి లీడర్ల లెక్క ఇంటింటికి తిరుగుతూ జనాలకు 'ఎన్యూమరేషన్ ఫామ్'లను అందించారు..ఈ సందర్భంగా డీఎంసీ మాట్లాడుతూ.. తెలంగాణలో జరుగుతున్న ఈ ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరు ఓటరు బాధ్యతగా పాలుపంచుకోవాలని అన్నారు. మీక అందజేసిన ఫామ్ ను ప్రతి ఒక్కరూ శ్రద్ధగా పూర్తి చేసి, తమ ఏరియా బిఎల్ఓ అధికారికి అందజేయాలని చెప్పారు.ఓట్లను తొలగిస్తారంటూ బయట నడుస్తున్న అపోహలను ఎవ్వరూ నమ్మొద్దని అన్నారు. 2025 లిస్టులో ఉన్న ప్రతి ఒక్క ఓటరుకు ఈ ఫామ్ ఇస్తున్నాం అని అధికారులు తేల్చి చెప్పారు. కానీ, ఒకవేళ టైంకు ఫామ్ నింపి ఇవ్వకపోతే.. నోటీస్ ఇచ్చిన తర్వాతనే ఓటర్ జాబితా నుంచి ఓట్లను తొలగిస్తామని స్పష్టం చేశారు. అందుకే ఇచ్చిన టైమ్‌లో ఫామ్స్ సబ్‌మిట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఓలు బొడ్డు రవీందర్, , శివకుమార్, బీఎల్ఓ సూపర్‌వైజర్ అశోక్, బీజేపీ బీఎల్ఏ-2 ఏడెల్లి బాలు పాల్గొని ఇంటింటి ముచ్చటను పరిశీలించారు.



# ఓటర్ల సర్వేపై కాంగ్రెస్ 'బీఎల్ఏ'లకు దిశానిర్దేశం..

### రంగంలోకి దిగిన మంత్రి పొన్నం, ఎమ్మెల్యే దానం!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 25:** ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియ ఇయ్యాల గురువారం మొదలవడంతో కాంగ్రెస్ పార్టీ అలర్ట్ అయింది. ఖైరతాబాద్ నియోజకవర్గం మాయత్‌నగర్ డివిజన్‌లోని 42 పోలింగ్ బూత్‌లకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లతో హైదరాబాద్ సిటీ ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ కలిసి సమావేశం నిర్వహించారు. ఈ మీటింగ్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియలో బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర చాల కీలకమైందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. వార్డుల్లో ఓటర్ల వివరాల నమోదు పక్కాగా జరిగేలా చూడాలని సూచించారు. సమావేశం అనంతరం నాయకులంతా నేరుగా హిమాయత్‌నగర్ డివిజన్‌లోని బూత్ నంబర్ 07 పరిధికి వెళ్లారు. అక్కడ బీఎల్ఓ , బీఎల్ఏ లతో కలిసి స్థానిక జనాలను కలుసుకున్నారు. ఎన్నికల కమిషన్ చేపట్టిన ఎస్ఐఆర్ సర్వే విశేషాలను, ఫామ్స్ ఎలా నింపాలో బస్తీ జనాలకు వివరంగా అర్థమయ్యేలా చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బూత్ లెవెల్ ఏజెంట్లు, స్థానిక కార్యకర్తలు భారీ సంఖ్యలో ఉన్నారు.



మీటింగ్‌లో మాట్లాడుతున్న ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్

# మోదీ 12 ఏండ్ల పాలనపై బీసీ లీడర్ల గంభీర చర్చ..

### శేరిలింగంపల్లిలో బీజేపీ ఓబీసీ మోర్చా మీటింగ్!

**ఇయ్యాల్టిన్యూస్, శేరిలింగంపల్లి, జూన్ 25:** ప్రధాని నరేంద్ర మోదీ 12 ఏండ్ల పాలన, దేశంలో జరిగిన అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలు, ప్రజల్లో ఉన్న నమ్మకంపై ఇయ్యాల గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గం బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఒక ముఖ్యమైన సమావేశం జరిగింది. ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ దగ్గరుండిఈ మీటింగ్‌ను నడిపించారు. నియోజక వర్గంలోని వివిధ బీసీ కుల సంఘాల ప్రతినిధులు, ఓబీసీ లీడర్లు ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో ప్రతినిధులు.సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన బీజేపీ రాష్ట్ర నాయకులు రామచందర్ రావు, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ.. దేశంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి మోదీ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్క బీసీ కుటుంబానికి అందుతున్నాయని, రాబోయే రోజుల్లో బీసీ లీడర్లంతా కలిసి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవియాదవ్, రాష్ట్ర కార్యదర్శి సుమన్, అనిల్ గౌడ్‌లతో పాటు రాష్ట్ర, జిల్లా, డివిజన్ స్థాయి నాయకులు, బీసీ సంఘాల ముఖ్యాధికారులు, బీజేపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని మోదీ పాలనపై తమ మద్దతు తెలిపారు.

# ముచ్చటగా ముగ్గురు సీఎంలు ఒకే స్టేజీపై... తుంగభద్ర గేట్ల ముచ్చట గిదే!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 25:** దక్షిణాది రాష్ట్రాల జల చరిత్రల ఇయ్యాల గురువారం నాడు ఒక గట్టి ముచ్చట నడిచింది. కర్ణాటకలోని విజయనగర జిల్లా తుంగభద్ర ప్రాజెక్టు కాడ ఏపీ, కర్ణాటక, తెలంగాణ సీఎంలతో పాటు కేంద్ర మంత్రి కలిసి 33 కొత్త స్పిల్‌వే (క్రాస్ట్) గేట్లను జెండా ఊపి ఊపకముందే పైలం ప్యాసెంజర్ లెక్క షురూ చేశారు. దాదాపు రూ.51 కోట్ల ఖర్చుతో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలు కలిపి ఈ కొత్త గేట్లను తయారు చేశారు. ఈ సంబురానికి ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు, కర్ణాటక సీఎం డీకే శివకుమార్, మన తెలంగాణ సీఎం ఎ. రేవంత్ రెడ్డి, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఒకే వేదిక మీదకి వచ్చారు. మన తెలంగాణ నుంచి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఏపీ నుంచి మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్ కూడా ఉన్నారు. గేట్లు ఓపెన్ చేసినంక హోసపేటలో ఒక పెద్ద బహిరంగ సభ పెట్టి గట్టిగనే మాట్లాడారు. మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "ఈ 33 గేట్ల పునరుద్ధరణ అనేది అంతర్రాష్ట్ర జలవనరుల చరిత్రలోనే గుర్తుండిపోయే ముహూర్తం. మూడు తారలుగా ఈ ప్రాంత జనాలు పడుతున్న పెద్ద తిప్పలు ఇట్టితో తీరిపోయినట్టే" అని సంతోషించారు. కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్




పనితీరు భలే ఉంటదని.. తక్కువ మాట్లాడి, పని ఎక్కువ చేయడం ఆయన స్టైల్ అని మెచ్చుకున్నారు. ఆయన ఉన్నాడు కాబట్టి మన సాగు, అప్పుడు కష్టాలన్నీ నూటికి నూరుపాళ్లు తీర నమ్మకం వ్యక్తం చేశారు. 'తుంగా పానం.. గంగా స్నానం" అనే సామెతను గుర్తు చేస్తూ తుంగభద్ర నది గొప్పతనాన్ని చంద్రబాబు నాయుడు కొనియాడారు. కేంద్రమంత్రి తోటి దక్షిణాది ముగ్గురు ముఖ్యమంత్రులు ఒకే దగ్గరికి రావడం ఒక అద్భుతమని, "రాష్ట్రాలుగా మనం వేరైనా.. దేశంగా మనమంతా ఒక్కటే" అని చాటిచెప్పినట్లు అయి ఉంది. పూర్వం విజయనగర సామ్రాజ్యానికి, హంపీకి ఈ నాదే రక్షణ కవచమని.. మంత్రాలయం రాఘవేంద్ర స్వామి, జోగులాంబ, విరూపాక్ష ఆలయాలన్నీ ఈ నది ఒడ్డునే వెలిశాయని గుర్తు చేశారు.



# డ్రైనేజీ తిప్పలు తీరుస్తాం.. హైడ్రాతో నాలా పూడికతీత పనులు షురూ!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 25:** అంబర్‌పేట్ డివిజన్ పటేల్ నగర్ బస్తీ జనాలు గురువారం నాడు స్థానిక మాజీ కార్పొరేటర్ ఐ.విజయ్ కుమార్ గౌడ్‌ను ఆయన ఆఫీసులో కలిసి తమ ఏరియాలోని డ్రైనేజీ, రోడ్డు కష్టాలను మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ.. బస్తీ జనాల తిప్పలు తీర్చేందుకు ఇప్పటికే అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సారు సహకారంతో కొత్త ఎస్సీ రోడ్డు కోసం ప్రపోజల్స్ పంపామని, గల్లీల్లో త్వరలోనే కొత్త రోడ్డు పనులు మొదలవుతాయని చెప్పారు. అలాగే డ్రైనేజీ లీకేజీల పంచాయితీని కూడా ఎమ్మెల్యే సారు దృష్టికి తీసుకెళ్లి గల్తీ లేకుండా త్వరలోనే పరిష్కరిస్తామని బస్తీ జనాలకు భరోసా ఇచ్చారు. ఇదే టైంలో ప్రేమ్ నగర్ నాలా గల్లీలో హైడ్రా సిబ్బందితో కలిసి నాలా పూడికతీత పనులను దగ్గరుండి చేయించారు. వానకాలం స్టార్ట్ అయింది కాబట్టి, ఎక్కడికక్కడ నాలాల్లో చెత్తచెదారం పేరుకుపోకుండా, నీళ్లు జామ్ అవ్వకుండా పూర్తి పూడికతీత పనులు పక్కాగా చేయాలని హైడ్రా సిబ్బందికి విజయ్ కుమార్ గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాక నర్సింగ్, వరుణ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ దుర్గ, హైడ్రా సిబ్బంది నిర్వహించారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

# చివర్లో అమ్మకాల దెబ్బ.. స్వల్ప లాభాలతో ముగిసిన మార్కెట్లు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 25:** ఈరోజు స్టాక్ మార్కెట్‌లో ఆరంభంలో మంచి ఊపు కనిపించింది. కానీ, చివరకు అమ్మకాల ఒత్తిడి పెరగడంతో లాభాలు గణనీయంగా తగ్గాయి. ఐటీ, మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్ షేర్లలో విక్రయాలు పెరగడం మార్కెట్‌పై ప్రభావం చూపింది. అయినప్పటికీ సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప లాభాలతో ముగిశాయి.నిఫ్టీ 34 పాయింట్లు పెరిగి 24,056 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 109 పాయింట్లు లాభపడి 77,100 వద్ద స్థిరపడింది. ఓఎన్‌జీసీ, పవర్‌గ్రిడ్, హిందాల్కో షేర్లు ఎక్కువగా నష్టపోయాయి.

మరోవైపు ఆటో, ఎఫ్ఎంసీజీ రంగాలకు చెందిన షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 0.55 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 0.47 శాతం చొప్పున నష్టపోయాయి.రంగాల వారీగా చూస్తే మెటల్ సూచీ అత్యధిక నష్టాలు నమోదు చేసింది. ఐటీ, ఆయిల్ అండ్ గ్యాస్ సూచీలు కూడా ఒత్తిడికి గురయ్యాయి. చమురు ధరలు తగ్గడం రూపాయికి మద్దతు ఇచ్చినప్పటికీ, మార్కెట్‌లో కొనుగోళ్ల ఉత్సాహాన్ని కొనసాగించడానికి అది సరిపోలేదని నిపుణులు పేర్కొన్నారు.







# అన్నా బాగున్నవా..

### అప్యాయంగా పలకరించుకున్న కేటీఆర్, ఈటల

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 25:** తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. గతంలో ఒకే పార్టీలో ఉండి ఇప్పుడు ప్రత్యర్థులుగా మారిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ పరస్పరం ఎదురుపడ్డారు. కరీంనగర్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ కొడుకు పెళ్లిలో ఈ ఆసక్తికర దృశ్యం కనిపించింది. ఒకే సమయంలో ఇద్దరు నేతలు ఎదురుపడటంతో పాత వైరాన్ని మరిచిపోయి పరస్పరం ఆప్యాయంగా పలకరించుకుని ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ అక్కడే ఉన్న తన కుమారుడు హిమాన్షును పిలిచి ఈటలతో మాట్లాడించారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నెటిజన్లు స్పందిస్తూ రాజకీయాలు వేరు స్నేహం వేరు అని కొందరు కామెంట్స్ చేస్తుంటే రాజకీయాల్లో శాశ్వత శత్రుత్వాలు ఉండవని మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు.



# ప్రధాని మోదీతో అమెజాన్ సీఈఓ భేటీ..

### భారత్‌లో రూ.లక్షల కోట్ల పెట్టుబడి ప్రకటన

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 25:** ప్రముఖ ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్, భారత్‌లో తన వ్యాపార కార్యకలాపాలను భారీగా విస్తరించేందుకు సిద్ధమైంది. ప్రధాని నరేంద్ర మోదీతో కంపెనీ సీఈఓ ఆండీ జెస్సీ సమావేశమైన అనంతరం ఈ కీలక ప్రకటన వెలువడింది. 2026 నుంచి 2030 మధ్య కాలంలో దేశంలో ఏకంగా 48 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 4.53 లక్షల కోట్లు) పెట్టుబడి పెట్టనున్నట్లు అమెజాన్ ప్రకటించింది. ఈ పెట్టుబడులతో భారత మార్కెట్‌పై తమకున్న దీర్ఘకాలిక నిబద్ధతను కంపెనీ మరోసారి స్పష్టం చేసింది.భారత్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను విస్తరించడానికి 2030 నాటికి అదనంగా 13 బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టనున్నట్లు ఆండీ జెస్సీ తెలిపారు. దీంతో కేవలం ఏఐ, క్లౌడ్ రంగంలోనే అమెజాన్ మొత్తం పెట్టుబడి 21 బిలియన్ డాలర్లను దాటనుంది. ఈ పెట్టుబడుల ద్వారా ముంబై, హైదరాబాద్‌లలోని అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యూఎస్) డేటా సెంటర్ల సామర్థ్యాన్ని గణనీయంగా పెంచనున్నారు. ఇది స్టార్టప్‌లు, వ్యాపార సంస్థలు, ప్రభుత్వ ఏజెన్సీలకు కస్టమ్ ఏఐ చిప్స్, సురక్షిత క్లౌడ్ టెక్నాలజీలు, డెవలపర్ టూల్స్‌ను అందుబాటులోకి తెస్తుంది. తద్వారా ఆవిష్కరణలను వేగవంతం చేయవచ్చని కంపెనీ పేర్కొంది.



# పుట్టినరోజు నాడు మొక్కలు నాటిన.... బీఆర్‌టీయూ లీడర్ నల్గొండ నరేందర్.

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 25:**

పుట్టినరోజు అంటే కేకులు కోయడమే కాదు.. భూమిని కాపాడుకునేందుకు మొక్కలు నాటాలని నిరూపించాడు బీఆర్‌టీయూ నాయకుడు నల్గొండ నరేందర్. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని గోల్నాక డివిజన్‌లోని వీరన్న గుట్ట టెంపుల్‌లో హరితసేన ఆధ్వర్యంలో మొక్కలు నాటే ప్రోగ్రాం పెట్టారు. ఈ ముచ్చటకు ముఖ్య అతిథిగా హరితసేన అంబర్‌పేట్ నియోజకవర్గ ప్రెసిడెంట్ నిరంజన్ పూలే హాజరైన నరేందర్‌కు బర్త్‌డే విషెస్ చెప్పారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజులు, పెండ్లి రోజులు, పండుగల లాంటి మంచి రోజుల్లో కచ్చితంగా ఒక్క మొక్కనైనా నాటాలని, పర్యావరణాన్ని కాపాడుకోవడంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. పుట్టినరోజులు, పండుగల నాడు ఆర్భాటాలు పక్కన పెట్టి మొక్కలు నాటాలని. కాలుష్యం లేని పచ్చని హైదరాబాద్‌ను తయారు చేయడానికి ప్రతి ఒక్కరూ తమవంతు సాయం అందించాలి అని నల్గొండ నరేందర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గోల్నాక డివిజన్ ప్రెసిడెంట్ కె. సురేష్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్కే బాబు పాల్గొని నరేందర్‌ను శాలువాతో సన్మానించి అభినందించారు. ఇంకా ఈ బర్త్ డే వేడుకల్లో సత్యనారాయణ, ధర్మేందర్, శ్రీనివాస్, సాయికుమార్, నిమ్మల యాదగిరి, రుద్రయ్య, కృష్ణయ్య, మారుతిలతో పాటు నరేందర్ దోస్తులు పాల్గొని మొక్కలు నాటారు.

## రేషన్ కార్డు లబ్ధిదారులకు బిగ్ అలర్ట్..

# ఇకపై వ్యక్తికి 7 కేజీల రేషన్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 25:** దేశంలోని అత్యంత పేద కుటుంబాలకు రేషన్ పంపిణీ విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. ఇందులో భాగంగా అంత్యోదయ అన్నయోజన స్కీమ్‌లో మార్పులకు కసరత్తు మొదలు పెట్టింది. జాతీయ ఆహార భద్రత చట్టం కింద ఇచ్చే అంత్యోదయ అన్న యోజన రేషన్ కోటాలో మార్పులు చేస్తూ 'నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ (అమెండ్‌మెంట్) బిల్లు, 2026' ముసాయిదాను కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ ప్రజాభిప్రాయం కోసం విడుదల చేసింది. దీని ప్రకారం ఇకపై అంత్యోదయ అన్న యోజన స్కీమ్ లబ్ధిదారుల్లో వ్యక్తికి ఏడు కేజీల చొప్పున రేషన్ ఇవ్వాలని ప్రతిపాదన చేసింది.



## 'ఎప్పటికీ క్షమించవద్దు.. ఎప్పటికీ మర్చిపోవద్దు'..

# ఎమర్జెన్సీ ఒక ఘోర పాపం: ప్రధాని మోదీ

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 25:**

దేశంలో ఎమర్జెన్సీ విధించి 51 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. భారత ప్రజాస్వామ్య చరిత్రలోనే ఇది అత్యంత చీకటి అధ్యాయమని, కాంగ్రెస్ చేసిన ఘోరమైన పాపమని అభివర్ణించారు. ఎమర్జెన్సీని విధించిన వారిని దేశ ప్రజలు 'ఎప్పటికీ క్షమించవద్దు..

ఎప్పటికీ మర్చిపోవద్దు' అని ఆయన పిలుపునిచ్చారు.ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రధాని మోదీ ఒక సుదీర్ఘ పోస్ట్ చేశారు. 'ఎమర్జెన్సీ 51వ వార్షికోత్సవం – భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఎంతటి చీకటి అధ్యాయమో తెలుసుకోండి' అనే శీర్షికతో ఆనాటి పరిస్థితులను వివరించారు. "ఎమర్జెన్సీ కాలంలో పౌరుల హక్కులను, మీడియా స్వేచ్ఛను దారుణంగా అణచివేశారు. ప్రతిపక్ష నాయకులందరినీ అరెస్టు చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పిన వారిని, రాజకీయ అసమ్మతి తెలిపిన వారిని తీవ్రంగా అణచివేశారు.

రచయితలు, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులతో పాటు



సామాన్య పౌరులను కూడా జైళ్లలో పెట్టి చిత్రహింసలకు గురిచేశారు" అని మోదీ ఆరోపించారు.

# తార్నాక వంజరి సంఘం మీటింగ్‌కు కామారెడ్డి జనాలు కదలిరావాలె

### - ఎదుగని వెంకటేశం వంజరి పిలుపు

**ఇయ్యాల్టి న్యూస్, కామారెడ్డి, జూన్ 25:** వచ్చే 28న ఆదివారం నాడు హైదరాబాద్ తార్నాకలోని వంజరి సంఘం భవనంలో జరగబోయే ముఖ్యమైన సమావేశానికి కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న వంజరి కులస్థులందరూ పెద్ద సంఖ్యలో తరలిరావాలని ప్రముఖ నాయకులు ఎదుగని వెంకటేశం కోరారు. ఈ మీటింగ్‌లో ప్రతి ఒక్కరూ గట్టిగా పాల్గొని తమ మనసులోని అభిప్రాయాలను వినిపించాలని నిర్ణయించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే రాష్ట్ర వంజరి సంఘం కార్యవర్గ ఎన్నికల్లో అన్ని విభాగాల్లో ఉంటున్న వంజరి కులస్థులకు అన్ని పదవుల్లో పోటీ చేసేందుకు సమాన అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా సంఘంలో మహిళలకు పెద్దపీట వేయాలని, చదువుకున్న మేధావులు, యువకులు లీడర్‌షిప్ తీసుకునేందుకు ముందుకు రావాలని సూచించారు.మన పిల్లల చదువుల కోసం హైదరాబాద్ మహానగరంలో హాస్టల్ వసతి చాలా అవసరమని, అందుకే ప్రభుత్వం ఉప్పల్ భగాయత్‌లో ఆత్మగౌరవ భవనం స్థలంలో వెంటనే స్టూడెంట్స్ హాస్టల్ బిల్డింగ్ కట్టాలని వంజరి వెంకటేశం అన్నారు.

దీనితో పాటు, సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన పేద వంజరి కులస్థుల పిల్లల పెండ్లిళ్ల కోసం వంజరి సంఘం ఆధ్వర్యంలో ఉచిత సామూహిక వివాహ వేడుకలను కూడా నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మన కుల ప్రయోజనాల కోసం, హక్కుల కోసం జరిగే ఈ తార్నాక మీటింగ్‌కు కామారెడ్డి నుంచి వంజరి బంధువులంతా భారీగా తరలివచ్చి సక్సెస్ చేయాలని ఆయన కోరారు .

# జమ్మూకశ్మీర్‌లో పోలీసులను చితకబాదిన సైనికులు.. కేసు నమోదు!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 25:** దేశాన్ని రక్షించే సైనికులకు, స్థానిక లా అండ్ ఆర్డర్ కాపాడే పోలీసులకు మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. జమ్మూకశ్మీర్‌లోని కిష్టవార్ జిల్లాలోని అథోలి పోలీస్ స్టేషన్‌పై కర్రలు, రాడ్లతో ఆర్మీ సిబ్బంది దాడికి తెగబడ్డారనే ఆరోపణలపై.. ఒక కమాండింగ్ ఆఫీసర్, మేజర్ సహా ఏకంగా 40 మంది ఆర్మీ సిబ్బందిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయడం నేషనల్ లెవెల్లో హాట్ టాపిక్‌గా మారింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం... 17 రాష్ట్రీయ రైఫిల్స్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎన్. అరుణ్ గాంధీ, మేజర్ వికాశ్ శర్మ, నయిబ్ సుబేదార్ శంకర్ గుర్కే సహా 40 మంది ఆర్మీ జవాన్లపై పోలీసులు కేసు ఫైల్ చేశారు. ప్రభుత్వ అధికారులపై దాడి చేయడం, పోలీస్ స్టేషన్ లోపలికి చొరబడి విధుల్లో ఉన్న సిబ్బందిని విచక్షణారహితంగా కొట్టడం వంటి తీవ్ర ఆరోపణలతో... వీరిపై హత్యాయత్నం, పబ్లిక్ ప్రాపర్టీ ధ్వంసం చట్టాల కింద కఠినమైన లీగల్ సెక్షన్లు నమోదు చేశారు.



# నేను ప్రజల గుండెల్లో ఉన్నా..

### విజయ్ కామెంట్స్‌పై స్టాలిన్ కౌంటర్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 25:** తమిళనాడు అసెంబ్లీలో మీ నాన్న ఎక్కడ అంటూ సీఎం విజయ్ ప్రతిపక్ష నాయకుడు ఉదయనిధి స్టాలిన్‌తో వ్యంగ్యంగా మాట్లాడటం తమిళరాజకీయాల్లో దుమారం రేపింది. ఈ వ్యాఖ్యలపై మాజీ ముఖ్యమంత్రి స్టాలిన్ తాజాగా స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. నేను ప్రజల హృదయాల్లో ఉన్నానని అన్నారు. నేను అసెంబ్లీలో లేకపోవచ్చు కానీ ప్రజల హృదయాల్లో.. ప్రజలు నన్ను వెతికే ప్రతిచోట నేను ఉన్నా అంటూ సమాధానం ఇచ్చారు. విజయ్ వ్యాఖ్యలపై సొంత కూటమిలోనూ కొందరు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. విజయ్ కామెంట్స్ సీఎం పదవి గౌరవాన్ని ప్రతిబింబించేలా లేవని, విజయ్ వ్యక్తిగత ప్రస్తావన చేయకుండా ఉండాల్సిందని వీసీకే అధినేత తోల్ తిరుమావళవన్ అన్నారు. అసెంబ్లీ మర్యాదను కాపాడాలని సీఎంను కోరారు. మరోవైపు తమిళనాడు అసెంబ్లీకి స్టాలిన్ త్వరలోనే తిరిగి వస్తారు అంటూ డీఎంకే నాయకుడు, ఎమ్మెల్యే క్టటటటఎన్ నెహ్రూ అన్నారు. ఇప్పటి వరకు కార్యకర్తలు సైలెంట్ గా ఉన్నప్పటికీ, మాజీ సీఎం సభకు తిరిగి రావాలని అందరూ కోరుకుంటున్నారని చెప్పారు. దీంతో విజయ్ రాజీనామా చేసిన అసెంబ్లీ స్థానం నుండి స్టాలిన్ బరిలో దిగుతారనే ప్రచారం మరోసారి జోరందుకుంది.



# వెనెజువెలాలో భారీ భూకంపాలు..

### 164కు చేరిన మరణాల సంఖ్య, 971 మందికి గాయాలు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 25:** వెనెజువెలాలో బుధవారం సాయంత్రం సంభవించిన రెండు వరుస భారీ భూకంపాలు తీవ్ర విధ్వంసాన్ని సృష్టించాయి. ఈ విపత్తులో ఇప్పటివరకు కనీసం 164 మంది ప్రాణాలు కోల్పోగా, 971 మంది తీవ్రంగా గాయపడినట్లు ఆ దేశ తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ అధికారికంగా ప్రకటించారు. వందలాది భవనాలు కుప్పకూలడంతో, శిథిలాల కింద వేలాది మంది చిక్కుకున్నట్లు అంచనా వేస్తున్నారు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.జాతీయ మీడియా ఇన్‌పుట్స్ ప్రకారం.. యూఎస్ జియోలాజికల్ సర్వే ప్రకారం, కారకాస్‌కు పశ్చిమంగా ఉన్న మొరాన్ తీరప్రాంతంలో కేవలం ఒక నిమిషం వ్యవధిలోనే రెండు శక్తివంతమైన భూకంపాలు సంభవించాయి. మొదటి భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 7.2గా నమోదు కాగా... మరుసటి నిమిషంలోనే 7.5 తీవ్రతతో రెండో భూకంపం సంభవించింది. వెనెజువెలా చరిత్రలో గత శతాబ్ద కాలంలో సంభవించిన అత్యంత బలమైన భూకంపాలలో ఇవి ఒకటిగా నిలిచాయి. దీని ప్రభావం ఎంత తీవ్రంగా ఉందంటే, దాదాపు 1,700 కిలోమీటర్ల దూరంలో ఉన్న బ్రెజిల్‌లోని అమెజాన్ ప్రాంతం, కొలంబియాల్లో కూడా ప్రకంపనలు రావడంతో అక్కడి భవనాలను ఖాళీ చేయించారు.






### ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసు..

# విచారణ వాయిదా

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 25:** పార్టీ మారిన ఎమ్మెల్యేలపై విచారణను హైకోర్టు ధర్మాసనం వచ్చేనెలకు వాయిదా వేసింది. బీఆర్ఎస్ నుంచి ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని స్పీకర్ గడ్డం ప్రసాద్ గతంలో తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. స్పీకర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ.. పలువురు ఎమ్మెల్యేలు పిటిషన్లు దాఖలు చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై స్పీకర్ చర్యలు తీసుకోలేదని, తాము సరైన ఆధారాలను సమర్పించినా వారిపై చర్యలు తీసుకోవడంలో స్పీకర్ విఫలమయ్యారని పేర్కొంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పిటిషన్లు వేయగా.. దానం నాగేందర్ పై అనర్హత వేటు వేయాలంటూ ఏలేటి మహేశ్వర్ రెడ్డి పిటిషన్ వేశారు. అన్ని పిటిషన్లపై విచారణ చేపట్టిన హైకోర్టు.. స్పీకర్ ట్రిబ్యునల్ తీసుకున్న నిర్ణయానికి సంబంధించిన నివేదికలను సమర్పించాలని గతంలోనే ఆదేశించింది. నేడు దీనిపై విచారణ చేసిన సీజే ధర్మాసనం ప్రతివాదులైన దానం నాగేందర్, బండ్ల కృష్ణ మోహన్‌లు కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను జులై 22కు వాయిదా వేసింది.

# ఈనెల 28న నల్లగొండకు సీఎం రేవంత్ రెడ్డి.. భారీ బహిరంగ సభ

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 25:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 28న నల్లగొండ జిల్లాలో పర్యటించనున్నారు. జిల్లా అభివృద్ధిలో భాగంగా సుమారు రూ.13,000 కోట్ల భారీ వ్యయంతో చేపట్టనున్న ఆర్అండ్‌బీ హ్యామ్ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన




శంకుస్థాపన చేయనున్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇప్పటికే నల్లగొండలో అధికారులతో సమీక్ష నిర్వహించి, అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ పర్యటన కోసం సీఎం హైదరాబాద్ నుండి హెలికాప్టర్?లో బయలుదేరి నల్లగొండ జిల్లా కనగల్ మండలం చేరుకుంటారు. అక్కడ మొదట మధ్యాహ్నం 3:30 గంటల ప్రాంతంలో కనగల్ మండలం మార్కెట్ యార్డు వద్ద నిర్మించిన హ్యామ్ రోడ్ల పైలాన్?ను ఆవిష్కరించనున్నారు. అనంతరం నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్?లో మొదటి ఫేజ్ డ్రింకింగ్ వాటర్ అందించే పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అభివృద్ధి పనుల శంకుస్థాపనల అనంతరం నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కాలేజీ మైదానంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతారు. ఈ సభలో సీఎం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

# ఇరాన్ అధ్యక్షుడి టూర్‌లో పాక్ ప్రధాని వింత ప్రవర్తన..

### నెట్టింట తీవ్ర దుమారం

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 25:** ఎవరైనా విదేశీ అతిథులు వచ్చినప్పుడు చాలా గౌరవంగా.. రెడ్ కార్పెట్ వేసి ఘనంగా స్వాగతం పలుకుతారు. కానీ పాకిస్థాన్‌లో ప్రధాని షెహబాజ్ షరీఫ్ మాత్రం చాలా వింతగా ప్రవర్తించారు. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ ఇస్లామాబాద్ పర్యటన సందర్భంగా అతిథులకు మర్యాద ఇవ్వకుండా.. తాను మాత్రమే గొడుగు కింద నడుస్తూ.. అతిథులు ఎండలో నడిచేలా చేశారు. ఆశ్చర్యంగా పాకిస్థాన్ అధ్యక్షుడు జర్దారీకి గొడుగు వేయబోతుండగా సున్నితంగా తిరస్కరించారు. అతిథులు కాకుండా తాను మాత్రమే గొడుగు కింద నడవడంతో షరీఫ్‌పై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్, విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ పాకిస్థాన్ పర్యటనకు వచ్చారు. ఇస్లామాబాద్‌లోని నూర్ ఖాన్ ఎయిర్‌బేస్‌లో అతిథులకు షరీఫ్, జర్దారీ స్వాగతం పలికారు. ఆ సమయంలో చాలా ఎండగా ఉంది. అయితే షెహబాజ్ షరీఫ్ గొడుగు కింద నడుస్తుండగా.. ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియన్, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీని మాత్రం ఎండలో నడిపించారు.ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పలువురు నెటిజన్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. "అతిథిగా వచ్చిన దేశాధ్యక్షుడికి గొడుగు ఇవ్వకుండా ఎలా వ్యవహరించారు? తీవ్ర ఎండలో విదేశీ నేతలను నిలబెట్టి.. తాను మాత్రం గొడుగు కింద నడవడం సరైన మర్యాదేనా?" అంటూ ప్రశ్నించారు.



ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

# ఫొటోల మోజులో క్షణ కాలపు సరదా.. ఒకే కుటుంబంలో ఐదుగురి జలసమాధి


**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 25:** ఒక అందమైన సాయంత్రం.. కుటుంబంతో గడిపిన సంతోషకరమైన క్షణాలను కెమెరాలో బంధించుకోవాలనే ఆశ.. కానీ, అదే వారి జీవితాలకు చివరి రోజవుతుందని ఆ కుటుంబం ఊహించలేదు.కర్ణాటకలోని కావేరి నది వద్ద కేవలం సెల్ఫీలు, ఫోటోల కోసం నీటిలోకి దిగిన ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మహిళలతో పాటు వారి కారు డ్రైవర్ ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయారు. నీటి ప్రవాహం తక్కువగానే ఉందని భావించి లోపలికి వెళ్లిన విజయమ్మ (50) అనే మహిళ మొదట లోతైన ప్రాంతంలోకి జారిపోగా, ఆమెను కాపాడే ప్రయత్నంలో శ్వేత (38), ప్రియాంక (28), చైత్ర (20) మరియు డ్రైవర్ మహేష్ కూడా ఒకరి వెనుక నీటి ప్రవాహంలో కొట్టుకుపోయారు. ప్రమాదం జరగడానికి కొన్ని నిమిషాల ముందే వారు నవ్వుతూ, సరదాగా తీసుకున్న చివరి వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో చూసేవారిని కన్నీరు పెట్టిస్తోంది. ఒడ్డునే ఉన్న ఒక నాలుగేళ్ల చిన్నారి, రవి అనే వ్యక్తి మాత్రమే ఈ ప్రమాదం నుండి ప్రాణాలతో బయటపడ్డారు. ఆ పసిపాపకు తల్లిదండ్రుల రూపంలో ఉన్న పెద్ద దిక్కు ఒక్కసారిగా దూరమైపోయింది. నదులు పైకి ఎంత ప్రశాంతంగా కనిపించినా, లోపల ఉండే సుడిగుండాలు, లోతులు అత్యంత ప్రమాదకరమైనవి. ఫోటోలు, వీడియోల మోజులో పడి భద్రతా హెచ్చరికలను నిర్లక్ష్యం చేయవద్దు, క్షణకాలం చేసే తప్పులు కుటుంబాలకు జీవితకాలపు శోకాన్ని మిగులుస్తున్నాయని పోలీసులు హెచ్చరిస్తున్నారు.





## అందాలు ఆరబోస్తూ... బికినిలో అవ్నీత్ కౌర్


**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 25:** బాలీవుడ్ బ్యూటీ అవ్నీత్ కౌర్.. చైల్డ్ ఆర్టిస్ట్‌గా కెరీర్ మొదలుపెట్టి ఇప్పుడు హీరోయిన్‌గా కూడా అవకాశాలు అందుకుంటుంది. తాజాగా ఈ భామ బికినీపై అందాలు ఆరబోస్తున్న ఫోటోలు షేర్ చేసి సోషల్ మీడియాని హీటెక్కిస్తోంది.



## చీరలో కృతి శెట్టి.. ఇంత అందంగా ఎప్పుడు చూసుండరు..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 25:** కృతి శెట్టి గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు. తన మొదటి సినిమాతోనే.. తెలుగు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటే ఈ హీరోయిన్. అయితే ఈ మధ్య అవకాశాలు తక్కువ కావడంతో.. ప్రస్తుతం తన ఇంస్టాగ్రామ్ ఫోటోల ద్వారా అభిమానులను ఆకట్టుకుంటూ ఉంది. తాజాగా ఈ హీరోయిన్ షేర్ చేసిన ఫోటోలు..తెగ వైరల్ అవుతూ అందరిని ప్రేమలో పడేస్తున్నాయి.





## స్విమ్ సూట్లో మెరిసిపోతున్న మిస్ వరల్డ్ ..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 25:**

వేసవి నుంచి ఉపశమనం పొందేందుకు తారలు సముద్ర తీరాలకు వెళు_న్నారు. ఇక అక్కడ వారు చేసే సందడిని వీడియోలు, పిక్ లలో బంధించి తమ ఫ్యాన్స్ తో షేర్ చేస్తున్నారు. అదే విధంగా మానుషి చిల్లర్ కూడా తను బీచ్ లో చేసిన సందడి ఫొటోలను ఫ్యాన్స్ కోసం తన ఇన్ స్టా ఐడీలో షేర్ చేసింది. ఇప్పుడు ఇవి కాస్తా వైరల్ గా మారాయి....

## చీరలో.. ఉక్కిరిబిక్కిరి చేస్తున్న కుషిత



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 25:** అందాల ఆరబోతకు మోడ్రన్ డ్రెస్సులు, చిట్టి పొట్టి బట్టలే అక్కర్లేదు. ఆరడుగుల చీరలో కూడా అందాలు ఆరబోయొచ్చు. ఈ నేపథ్యంలోనే కుషిత కల్లపు తాజాగా తన ఇన్‌స్టాలో కొన్ని ఫోటోలను షేర్ చేసింది.

## ప్రెగ్నెన్సీ కన్ఫామ్ చేసిన సమంత..

### ఇక సినిమాలకు బ్రేక్..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 25:** టాలీవుడ్ అందాలతార సమంత అభిమానులకు గుడ్ న్యూస్ చెప్పారు. మా ఇంటి బంగారం సినిమా థాంక్యూ మీట్‌లో సమంత మాట్లాడుతూ..తాను మళ్లీ కొన్ని రోజులు గ్యాప్



తీసుకుంటున్నానని ఫ్యాన్స్ క్షమించాలని అన్నారు. మెటర్నిటీ లీవ్స్ కోసం తాను కొంతకాలం సినిమాలకు గ్యాప్ ఇవ్వబోతున్నట్టు చెప్పారు. సమంత నటించిన మా ఇంటి బంగారం సినిమా ఇటీవల విడుదలై మంచి విజయం సాధించింది. ఈ సినిమాలో సమంత నటనపై ప్రశంసలు అందుతున్నాయి.అయితే ఈ సినిమా ప్రమోషన్స్ లోనే సమంత బేబీ బంప్ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో సమంత ప్రెగ్నెన్సీతో ఉందా అని చాలా మంది అనుమానం వ్యక్తం చేశారు. ఇప్పుడు ఎట్టకేలకు సమంత ఆ విషయంపై క్లారిటీ ఇస్తూ ప్రెగ్నెన్సీని కన్ఫామ్ చేశారు. ప్రెగ్నెన్సీ గురించి చెబుతున్న సమయంతో ఆమె ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నట్టు కనిపించింది. పక్కనే తన భర్త రాజ్ నిడమూరు కూడా కూర్చుని ఉండగా ఆయన సైతం మురిసిపోయారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో అభిమానులు, ప్రేక్షకులు సమంతకు కంగ్రాట్స్ చెబుతూ కామెంట్స్ చేస్తున్నారు.

## సీటు కోసం రణరంగంగా మారిన ఆర్టీసీ బస్సు..

### జుట్లు పట్టుకుని పొట్టు పొట్టు కొట్టుకున్న మహిళలు!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 25:** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించినప్పటి నుండి సీట్ల కోసం జరుగుతున్న గొడవలు నిత్యకృత్యంగా మారాయి. తాజాగా ఖమ్మం జిల్లాలో సీటు కోసం మహిళలు ఏకంగా బస్సులోనే కొట్టుకున్న ఘటన తీవ్ర కలకలం రేపింది. తోటి ప్రయాణికులు ఆపుతున్నా వినకుండా రణరంగం సృష్టించారు.మధిర డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు మధిర నుండి ఖమ్మం వైపు వెళ్తోంది. బస్సులో ప్రయాణికుల రద్దీ చాలా




ఎక్కువగా ఉంది. వైరా మండలం పాలడుగు గ్రామ సమీపంలోకి రాగానే బస్సు ఎక్కిన ఒక కుటుంబానికి చెందిన వ్యక్తికి సీటు దక్కలేదు. దీంతో ఆ కుటుంబానికి చెందిన మహిళ.. పక్కనే కూర్చున్న ఇతర మహిళలతో సీటు విషయంలో వాగ్వాదానికి దిగింది. నాదంటే నాది అంటూ ఇరువర్గాల మధ్య మాటామాటా పెరిగింది.ఈ ఘర్షణ కాస్తా ముదిరి పరస్పరం దాడులు చేసుకునే వరకు వెళ్లింది. సీట్లపైనే ఒకరినొకరు తోసుకుంటూ, జుట్టు జుట్టు పట్టుకుని తీవ్రస్థాయిలో కొట్టుకున్నారు. మహిళల మధ్య తోపులాట చూసి తోటి ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. చివరకు ఆర్టీసీ బస్సు సిబ్బందితో పాటు ప్రయాణికులు జోక్యం చేసుకుని తీవ్రంగా శ్రమించి వారిని శాంతింపజేశారు. ఈ రచ్చ కారణంగా బస్సు ప్రయాణం కొంతసేపు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీనికి సంబంధించిన దృశ్యాలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## బిగ్‌బాస్ హౌస్‌లకి ఖాకీ సాబ్!

### 'ఛాన్స్ ఇస్తే సత్తా చాటుతా' అంటున్న ఎస్ఐ నాగార్జున రెడ్డి

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 25:** పోలీస్ ఉద్యోగం అంటేనే కత్తుల మీద సాము. ఒక దిక్కు రాజకీయ లొల్లి, ఇంకో దిక్కు దొంగతనాలు, మర్డర్లు... రాత్రనక పగలనక డ్యూటీలు చేస్తూ నరకం చూస్తుంటారు. కానీ, ఇట్లాంటి కష్టతరమైన డిపార్ట్‌మెంట్‌లో ఉంటూనే.. రంగుల ప్రపంచం, గొడవలు, ఎమోషన్స్‌తో నడిచే 'బిగ్‌బాస్' రియాలిటీ షోలకి పోతానని ఒక ఎస్ఐ సాబ్ ముందుకొచ్చుడు ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో గరం గరం ముచ్చటగా మారింది. ఏపీ నంద్యాల జిల్లా గడివేముల పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేస్తున్న నాగార్జున రెడ్డి.. తనకు బిగ్‌బాస్ సీజన్-10ల కంటెస్టెంట్‌గా అవకాశం ఇయ్యాలంటూ ఒక సెల్ఫీ వీడియో వదిలిపెట్టారు. అది కాస్త సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతున్నది. డ్యూటీలో గంభీరంగా ఉండే




నాగార్జున రెడ్డి.. ఇంట్ల మాత్రం పక్కా ఫ్యామిలీ మెన్. బిగ్‌బాస్ షోను రెగ్యులర్‌గా చూస్తే ఆయన ఇద్దరు బిడ్డల ముచ్చట మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఎస్ఐ సాబ్ చెప్పిండు. "పోలీస్ డిపార్ట్‌మెంట్‌ల ఉంటూ రోజు ఎన్నో సవాళ్లను, మెంటల్ ప్రెజర్‌ను తట్టుకుని డ్యూటీ చేస్తున్నాను. నాకు గనుక బిగ్‌బాస్ హౌస్‌లకి పోయే ఛాన్స్ ఇస్తే.. అక్కడ ఎలాంటి మైండ్ గేమ్స్ అయినా అడుతా. నాకున్న లీడర్‌షిప్ క్వాలిటీస్ ఏంటో చూపెట్టి నా సత్తా ఏందో నిరూపిస్తా" అని నాగార్జున రెడ్డి ఫుల్లుగా మాట్లాడుతున్నారు.ఒక బాధ్యతగల పోలీస్ ఆఫీసర్ ఇట్లా పబ్లిక్‌గా ఎంటర్‌టైన్‌మెంట్ షోకి పోతానని వీడియో పెట్టడం అందరికీ ఇంట్రెస్టింగ్‌గా అనిపించినా.. మరి దీనికి ప్రభుత్వం నిబంధనలు ఒప్పుకుంటాయా? పైఅధికారులు పర్మిషన్ ఇస్తారా? లేదా? అనేది ఇప్పుడు సస్పెన్స్‌గా మారింది..

## ఏ బ్రాండ్ తాగిండో మహానుబావుడు.. పక్షిలా కరెంటు తీగలపై వాలిండు...



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 25:** చుక్క పడితే చాలు.. లోకం నాదే అనుకునే మందుబాబుల ముచ్చట్లు రోజుకో తీరుగ వింటుంటాం. కానీ ఉత్తరప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్ జిల్లాలో ఒకడు చేసిన పని చూస్తే నవ్వాలో, ఏడవాలో అర్థం కాక జనాలు తలలు పట్టుకున్నారు! పర్సా ఖుర్ద్ గ్రామానికి చెందిన దీన్ దయాళ్ అనే కిలేడీ గాడు ఫుల్‌గా తాగిండు. మత్తు నెత్తికెక్కి ఏమైందో ఏమో గానీ.. నేరుగా ఊరి చివరలో ఉన్న 11 ఖు హై-వోల్టేజ్ కరెంట్ స్తంభం ఎక్కేసిండు. అంతటితో ఆగకుండా, ఇంట్లో మంచం మీద పండుకున్నట్టు ఆ కరెంట్ వైర్ల మీద దులాయి లెక్క వాలినాడు. వైర్ల మీద వాడు పండుకున్న తిప్పలు చూసి గ్రామస్తుల గుండె ఆగినంత పనైంది. వెంటనే కిందకి దిగమని కేకలు పెట్టినా, మనోడు గాల్లో తేలుతూ ఎవరి మాట వినలేదు.సమాచారం అందుకున్న పోలీసులు, విద్యుత్ శాఖ అధికారులు పరుగు పరుగున వచ్చారు. "గా లైన్ కరెంట్ తీసేయండి సారూ" అని ముందే అలర్ట్ చేసి, సుమారు రెండు గంటల పాటు నచ్చజెప్పి, బతిమిలాడి ఎట్టకేలకు వాడిని సురక్షితంగా కిందికి దించారు. వాడు స్తంభం ఎక్కడానికి ముందే అదృష్టవశాత్తూ ఆ లైన్‌లో కరెంట్ సరఫరా ఆగిపోయింది! ఒకవేళ కరెంట్ ఉండి ఉంటే.. మనోడు అక్కడికక్కడే 'ఫ్రై చికెన్' అయిపోయేవాడని జనాలు ముక్కున వేలేసుకుంటున్నారు.ప్రస్తుతం ఈ "వైర్ల మీద శయనించిన వీరుడి" వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. కరెంట్ లేక వాడు బతికిపోయాడో కానీ.. ఊరోళ్లకు మాత్రం పిచ్చెక్కింత పని చేశాడు!

ON BEHALFOF RRR MEDIA PRIVATE LIMITED. 2-3-603/49A, PATELNAGAR, AMBERPET, HYDERABAD.TELNGANA 500013..
EDITOR:RAMAN RAJU RATHNA.RNI NO:TG/2024/1093, Email:ramannews9@gmail.com Phone:9949152838,7013794396